తెలుగు కళాసమితి న్యూజెర్సీ రాజాలక్ష్మీ ఫౌండేషన్‌వారి కథల పోటీలో రూ. 500/-లు బహుమతి గెలుచుకున్న కథ.

# ఆత్మజ్ఞాని

టి. రాఘవేంద్రరావు

కరువు జిల్లాలో ఓ తాలూకా పట్నం.


శాశ్వతంగా కరువు జిల్లాగా ప్రకటించారు ఎప్పుడో, భారతదేశాన్ని ఏలిన బ్రిటిష్ ప్రభుత్వంవారు.

ఆ ఊళ్ళో కాలేజి.

మధ్యాహ్నం ఒంటిగంట గంటకొట్టారు. విద్యార్థులు బయటికి వచ్చారు.

ఎండ మండిపోతోంది.

చెట్ల నీడ హాయిగా వుంది.



వనమహోత్సవం పేరుతో నాటబడిన చెట్లు.

మంత్రిగారు, కలెక్టరుగారు ఇలాంటివాళ్ళు వచ్చినపుడల్లా చెట్లు నాటే కార్యక్రమం. చెట్లు నాటాలని అప్పడయినా గుర్తుకొచ్చేది.

నాకు ముప్పయ్ ఏళ్ళ సర్వీసు.

ముప్పయ్ పెద్ద చెట్లయినా వుండాలి అంటూ చెట్లకు నీళ్ళు పెట్టించేవాడు ప్రిన్సిపాలు.

ఆయనకు టైగర్ అనే పేరు కూడా వుండేది.

ఆ కళాశాల చుట్టూ ఎర్రటి నేల.

కుంకుమ రంగు మట్టి.

ఎప్పుడో ఓ కవిగారు వచ్చారు.

భారతమాత దిద్దుకున్న తిలకం అన్నారు.

గంట కొట్టగానే బయటికి వచ్చిన రంగారావు ఓ చెట్టు నీడలో కూచున్నాడు. టిఫిన్ పెట్టె తెరిచాడు. మజ్జిగన్నం, చింతకాయ పచ్చడి.

ఇదెందుకో ఇష్టం. లోకంలో ఇన్ని కూరలుండగా ఇదే ఎందుకంత ఇష్టమో తెలీదు.

నాన్నమ్మకూ ఇదే ఇష్టం.

తాతయ్యకూ ఇదే ఇష్టం.

రంగారావు నవ్వుకున్నాడు.

ఎందరో విద్యార్థులు గుంపులు గుంపులుగా కూచున్నారు. కొందరు ఏకాంతంగా చెట్ల కింద కూచున్నారు.

అన్నం తినటం పూర్తయింది.

ఏదో పుస్తకం తెరుస్తూ వుండగా బాబాయ్ వచ్చాడు.

ఎందుకొచ్చాడోనని ఆదుర్దాపడ్డాడు రంగారావు.

చేతిలో రెండు యాపిల్ పళ్ళున్నాయ్.

రంగారావు చేతిలో ఓ యాపిల్ పండు పెట్టి, మరొకటి తను తింటూ కూచున్నాడు బాబాయ్.

"బాబాయ్ బస్తీ ఎందుకొచ్చావ్?"

"మన వెంకడిని జైల్లో వేశారు."

వెంకడిని జైల్లో పెట్టారనగానే రంగారావు చేతిలోంచి యాపిల్ పండు జారి పడింది.

"ఎందుకు బాబాయ్?"

"వాడు చుక్కమ్మను చంపేశాడు."

చుక్కమ్మ వాడి పెళ్ళాం.

"చుక్క లాగా వున్నావ్ చుక్కమ్మా. వెంకడి

"చుక్కమ్మ చచ్చిపోయిందా" అన్నాడు రంగారావు దిగులుగా.

"చంపితే చావదురా"

"ఎందుకు చంపాడు బాబాయ్"

"నీ కెందుకూ. వెంకడు నిన్ను చూడాలంటున్నాడు. తాలూకాఫీసు కాంపౌండులోనే జైలు కదా. ఇక్కడికి దగ్గరే. రా వెళ్దాం."

మధ్యాహ్నం కాలేజికి వెళ్ళకుండా బాబాయి వెంట బయల్దేరాడు.

"వెంకడిని ఏం చేస్తారు"

"ఉరి తీయవచ్చు. మనం ప్రయత్నిస్తే వాడికి శిక్ష పడకపోవచ్చు"

"మనం ప్రయత్నిద్దాం బాబాయ్"

"సరే"

రంగారావు ఆరటపడ్డాడు.

తాలూకాఫీసు కాంపౌండులో జైలు.

"నీ ఊరుకోరా" బాబాయి సముదాయించాడు.

"ఇంకా శిక్ష పడలేదు కదా"

"దీనికి ఉరిశిక్షో, జీవిత ఖైదో" అన్నాడు పోలీసు శీనయ్య.

కానీ వెంకడు నవ్వుతున్నాడు.

వాడి ధోరణి రంగారావుకు ఆశ్చర్యం వేసింది.

"వెంకా నీకు భయం లేదురా"

"ఏముంది బాబూ. ఉరి అయితే చస్తాను. నీ కడుపున పుడతాను. అంత దుఃఖంలోనూ నవ్వాగింది కాదు"

"మళ్ళీ పుడతావా?"

"అవును. నాన్నమ్మ పొద్దున్నే చదివేది అందులో కిట్టయ్య చెప్పాడుగా"

భగవద్గీత నాన్నమ్మ పారాయణం చేసేది.

అగ్రష్టం" అనేది నాయనమ్మ.

వెంకడు వాళ్ళ పాలేరు.

చుక్కమ్మ పట్నం పిల్ల.

పోలీసుల కాపలా.

బాబాయిని చూసి పోలీసు లేచాడు.

"వెంకడిని చూడాలా బాబూ"

"అవును శీనయ్యా"

"రండి"

రంగారావును చూడగానే వెంకడి మొహం పెద్దదయింది.

కటకటాల్లోంచి చేతులు చాచాడు.

రంగారావు చేతిని ముద్దుపెట్టుకున్నాడు.

వాడి కళ్ళల్లో నీళ్ళు.

"రంగయ్యా" అన్నాడు.

రంగారావుకు ఏడుపాగింది కాదు.

బావురుమన్నాడు.

"బాబూ నా పనులు నేను చేసుకుంటూ ఇవన్నీ వింటూ వుంటాను."

నాన్నమ్మ తరుచు అనేది "వాడు కర్మయోగిరా" అని

రంగారావు నెమ్మదిగా అడిగాడు.

"చుక్కమ్మను ఎందుకు చంపావ్?"

"కోపం బాబూ, కోపం.మనిషిని పశువును చేస్తుంది"

"తెలిసీ ఎందుకు చంపావ్?"

"అదంతా ఖర్మ"

రంగారావు దీనంగా చూశాడు వెంకడివైపు.

"బాబూ ఉరిశిక్ష అయితే చచ్చి నీ కడుపున పుడతాను. జీవిత ఖైదు అయితే ఇరవై ఏళ్ళు ఓపిక పట్టు. మళ్ళీ వచ్చి నీ పిల్లల్ని ఎత్తుకుంటాను."

రంగారావు కాళ్ళీడ్చుకుంటూ బయల్దేరాడు.

రంగారావుది దగ్గరే ఓ పల్లె.

రోజూ బస్సులో ప్రయాణం.

"నువ్వు వెళ్ళిపో. నేను రేపు వస్తాను" అన్నాడు బాబాయ్.

"ఎందుకు బాబాయ్?"

"ప్లీడరుగారి దగ్గరకు వెళ్తున్నాను. వెంకడిని విడిపించాలి"

[illegible]లో గజేంద్రుడిని విడిపించడానికి వెళ్తున్న కృష్ణుడిలా కనిపించాడు బాబాయి.

సాయంత్రం ఊరు చేరాడు రంగారావు.

వీధి అరుగు మీద తాతగారు.

చుట్టూ రైతులు.

ఏదో గట్టిగా వాదించుకుంటున్నారు.

రంగారావు మొహంలో విషాద రేఖలు.

"హార్లిక్స్ తాగుతావురా" అంది తల్లి.

"వద్దు కాఫీ ఇవ్వు. నాన్నేడీ?"

"తోటకు వెళ్ళారు."

ఈ నాన్నకు ఏమీ పట్టదు. అస్తమానం తోట, పొలం.

కాఫీ తాగుతూ ఆలోచనలో పడ్డాడు.

మనో నేత్రాలకు మెడ చుట్టూ ఉరిత్రాడుతో వెంకడు కనిపించాడు.

రంగారావు ఇంట్లో వుండలేకపోయాడు.

బయటికి వచ్చాడు.

సాయంత్రం. సంధ్యారుణిమ.

ఊరి చుట్టూ ఎర్రమట్టి పొలాలు.

వాటి మీద నుంచి ఆకాశం దాకా కుంకుమ రేఖలు.

వీధి అరుగు మీద తాతగారు కొలువుతీర్చారు.

తాతయ్య ఎర్రటి మనిషి.

వెనక్కు దువ్విన పెద్ద జుట్టు. కోర మీసాలు. కృష్ణదేవరాయల్లా కనిపిస్తాడు, రంగారావు కళ్ళకు.

"అయ్యా వెంకడిని విడిపించడానికి చిన బాబుగారు వెళ్ళారు కదా"

"అవును. ప్లీడర్ హనుమంతరావుగారు కేసు చూస్తారు" అన్నారు తాతగారు.

"ఇంకేం. వెంకడు ఒడ్డున పడ్డట్టే."

రంగారావుకు సంతోషం వేసింది.

వెంకడంటే చిన్నతనంలో తనను భుజం మీద మోసుకుని తిరిగినవాడు. వాడి వెంట పొలాల్లో తిరగడం ఓ గొప్ప అనుభవం.

మట్టి వాసన. మొక్కల అందాలు. గాలితో చెట్ల సయ్యాటలు, పూలబాసలు.

వెంకడు మట్టిమనిషి.

'పొలం మన తల్లి. మట్టి తల్లి.

ఈ నమ్మకం వున్నవాడే రైతు' అనేవాడు వెంకడు.

వాడి మాటలు, చేష్టలు రంగారావు మనసులో కలల అలలుగా మెదిలాయ్.

వాడిని ఉరితీస్తే...

రంగారావు దుఃఖాన్ని దిగమింగాడు.

ఆ రాత్రి రంగారావుకు నిద్రపట్టలేదు.

వెంకడి మొహం దీనంగా కనపడసాగింది.

వెంకడిని ఏం చేస్తారు?

వెంకడు ఇంట్లో మనిషి. పాలేరు.

పరాయివాడు కాదు.

వెంకడు, తాతయ్య, బాబాయ్, నాన్న.

వీళ్ళు నలుగురూ తన బాల్యం చుట్టూ తిరిగిన మనుషులు. ఏ ఒక్కరు కనిపించకున్నా వెలితి.

"వెంకడు కర్మయోగి" అనేది నాన్నమ్మ.

నాలుగ్గంటలకే లేచేవాడు.

ఎడ్లను తోలుకుని ఆరింటికల్లా చేనుకువెళ్ళేవాడు.

రాత్రిళ్ళు చాలాసార్లు పొలంలో పడుకునేవాడు.

భయం అనేది తెలీనివాడు.

"ఆంజనేయస్వామిని తలుచుకుంటాను" అనేవాడు.

ఇంత మంచివాడు, భక్తి వున్నవాడు, భార్య చుక్కమ్మను ఎలా చంపాడు?

కంసాలి వెంకట్రాయుడు తత్వాలు పాడుతుంటే గంటల తరబడి వినేవాడు.

వెంకట్రాయుడికి చదువు రాదు. కానీ తత్వాలు పాడుతుంటే గొంతులో ఏదో ఆర్తి.

ఆ ఆర్తి వెంకడికి అర్థం అయ్యేది.

"ఆ గొంతులో దేవుడున్నాడు రంగన్న బాబూ" అనేవాడు. రంగారావు ఆశ్చర్యంతో వాడి వైపు చూసేవాడు.

ఇంత తెలిసినవాడు చుక్కమ్మను ఎలా చంపాడు? రంగారావు ఆలోచనలోపడ్డాడు.

ఒక్కసారి నాన్నమ్మ కట్టుకున్న ఎర్రచీరకు బెదరి ఎద్దు పొడవటానికి వచ్చింది.

వెంకడు అడ్డువెళ్ళి కలయపడ్డాడు.

మోచేతికి దెబ్బలు తగిలినై.

"బాబూ నాన్నమ్మ అన్నం పెడుతుంది. ఆ అన్న రసంతో బతుకుతున్నవాణ్ణి. ఆమెను కాపాడుకున్నాను."

రంగారావుకు వెంకడొక మహోన్నత వ్యక్తిలా కనిపిస్తాడు.

ఆ రాత్రి భోజనాలయ్యాక రంగారావు నిద్రపోవటానికి ప్రయత్నించాడు.

తల్లీ, నాన్నమ్మ మాట్లాడుకుంటున్నారు.

'వాడి ఖర్మ. చుక్కమ్మ ప్రవర్తన మంచిది కాదట. పట్నంలో దాని ఆటలు సాగించేదట" నాన్నమ్మ అంటున్నది.

రంగారావుకు ఆశ్చర్యం వేసింది.

చుక్కమ్మను చంపటానికి కారణం తనలోని కోపం అన్నాడు. చుక్కమ్మ ప్రవర్తన గురించి ఒక్క ముక్కయినా అనలేదు.

తప్పు తన మీద వేసుకున్నాడు. చుక్కమ్మ మీద వేయలేదు. రంగారావుకిది చాలా గొప్ప విషయంగా కనిపించింది.

ఆ రాత్రి గడిచింది.

పొద్దున్నే బాబాయి వచ్చాడు.

దావానలం లాంటి వార్త తెచ్చాడు.

"వెంకడు ఊపిరి బిగపట్టి స్వయంగా ప్రాణాలు వదిలాడట."

"నాయమ్మా" అంటూ బావురుమన్నాడు రంగారావు.

"ఒరేయ్ వాడు ఆత్మజ్ఞాని. ఇది భారత దేశం. ఈ దేశంలో [illegible]జ్ఞానం కలగటానికి చదువే అక్కర్లేదు. ఇక్కడ పుడితే చాలు. ఇది పుణ్యభూమి."

◆◆◆



● బొంబాయిలో గల ఓ నటి తల్లికి తెలుగు సినిమా కంపెనీ ఈ విధంగా టెలిగ్రాం ఇచ్చింది.

"బుక్‌డ్ యువర్ డాటర్ యాజ్ హీరోయిన్ విత్ ప్లెజర్ రేట్ ఫైవ్‌లాక్స్"

అందుకు నటి తల్లి ఇచ్చిన టెలిగ్రాం:

"యాక్సెప్టెడ్ యువర్ రేట్. బట్ ప్లెజర్ ఎక్స్ట్రా..."

● పైఇంటి బాల్కనీలో ఆరవేసిన సాక్సులో ఒకటి గాలికి క్రిందపడిపోయింది.

క్రింద వున్న నాలుగేళ్ళ కుర్రాడు అది తీసుకుని పై ఇంటికెళ్ళాడు. ఆ ఇంటి యాజమానితో "అంకుల్! మీ ఇంట్లో ఎవరిదిది? ఎంత పెద్ద నిరోధ్!"అంటూ ఇచ్చి వెళ్ళిపోయాడు.

—బద్దిగం పాండురంగారెడ్డి

## ● కమిట్‌కాని నగ్మా ●

తెలుగులో అతి తక్కువ వ్యవధిలో, మోస్ట్ సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌గా, అగ్రస్థానానికి చేరుకున్న ఉత్తరాది అందాల అపరంజి బొమ్మ 'నగ్మా'. ప్రస్తుతం నిర్మాణంలో వున్న సూపర్ పోలీస్, గ్రాండ్ మాస్టర్, ఆవేశం, సూర్య పుత్రులు, కాలదన్ (తమిళ్), చిత్రాలు మినహా మరే కొత్త చిత్రానికి తన అంగీకారం తెలుపకపోవడం పరిశ్రమలో తీవ్ర చర్చనీయమైంది.

– రత్న

